## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** విద్యార్థుల భవి ష్యత్తుకు పునాదులు వేసే 10వ తరగతి పరీక్షలు పకడ్బం దీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవా ర్ ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలోని చాణిక్య హైస్కూల్లో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని, కొత్తకోట నివేదిత హై స్కూల్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల పరీక్ష పత్రాలపై భద్ర త తెలుసుకున్నారు. వేసవి ఉన్నందున విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర వైద్య సదుపాయం అందుబాటులో ఉంచాలని పరీక్షల నిర్వహణకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల దగ్గర అప్రమత్తంగా ఉండాలి..

**పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు ఎవరికి అనుమతి లేదు..**

**జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి..**



**పెబ్బేరు,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షల సందర్భంగా పెబ్బేరు మండలంలోని కస్తూర్బా రెసిడెన్షియ ల్ హైస్కూల్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షలు జరుగుతున్న విధానాన్ని అక్కడ ఉన్న అధికారులను, ఎస్ఐ డి.జగదీశ్వర్ ను అడిగి తెలుసుకొని పోలీస్ బందోబస్తును తనిఖీ చేసి భద్రతాపం ౖమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ వనపర్తి జిల్లాలోని 10వ తరగతి పరీక్ష కేంద్రాల దగ్గ ర ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్ అ నుమతించరాదని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రం చుట్టూ 100మీటర్ల వరకు ఎవరిని లోపలికి రానియ్యకుండా విధులు నిర్వర్తించాలని, పరీక్ష కేంద్రాల దగ్గర 144సెక్షన్ అమల్లో ఉన్నందున్న ఎవరు గుంపులుగా ఉండరాదని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల భద్రత ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు.

## పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు..

**జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు**

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట మండలంలోని కోటకొండ హైస్కూల్ మద్దూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్, జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం హైస్కూల్, జడ్పీహెచ్ఎస్ బాలుర హైస్కూల్ మొదలగు పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేసిపరీక్షలు జరిగే విధానాన్ని అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల దగ్గర ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లను అనుమతించరాదని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రం చుట్టు 100 మీటర్ల వరకు ఎవరిని లోపలికి రానివ్వకుండా విధులు నిర్వర్తించాలని, పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని ఎస్పీ తెలిపారు. పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగే విధంగా కృషి చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.





## టౌన్‌హాల్ నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి...

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ ప్రజలకు వివిధ ప్రదర్శన కార్యక్రమాలు ప్రభుత్వ కార్యక్రమాలకు అనువుగా ఉంటే టౌన్ హాల్ నిర్మానం పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తి పట్టణంలో నిర్మిస్తున్న టౌన్ హాల్ భవన నిర్మాణ పనులు, ఫ్లోరింగ్, కలరింగ్ విద్యుత్, త్రాగునీరు, శానిటేషన్, గ్రీనరీ తదితర పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజీవ్ చౌక్ రోడ్డు వైన్డింగ్ పనులు పరిశీలించారు. పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బుగ్గపల్లి తాండా మిషన్ భగీరథ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విక్రంసింహారెడ్డి. ఈఈ దేశ్యా నాయక్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు వైన్డింగ్ పనులు
పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


## పాతబజార్ ఆలయంలో ఎర్రశేఖర్ పూజలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాతబజార్ ఆంజనేయ స్వామి ఆలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. హనుమాన్ కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, అశోక్ యాదవ్, బుక్కా వెంకటేశం,మీనాజ్, కృష్ణయ్య, కరాటే శ్రీను, పరుశవేది, మురళి, రవి రఘు, రాఘంవేందర్ పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న ఎర్రశేఖర్

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# లబ్ధిదారుల్లో డబుల్ హ్యాపీ..!

**- డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులతో మంత్రి మాటాముచ్చట..!**

**- పండుగ సాయన్న వారసులను పలుకరింపు**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని నూతనంగా వెలసిన కాలనీల తోపాటు శివారు ప్రాంతాల్లో అన్ని అభివృద్ధి పనులను చేపడుతామని పర్యాటక , ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వీరన్నపేట, క్రిస్టియన్‌పల్లి, దివిటిపల్లి డబుల్ బెడ్రూం కాలనీల్లో సకల వసుతుల కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వీరన్నపేట డబుల్ బెడ్రూం కాలనీలో మంత్రి పర్యటించారు. త్వరలో ఏర్పాటు కానున్న బైపాస్ రోడ్డుతో ఈ కాలనీకి మరింత డిమాండ్ పెరగనున్నదన్నారు. దివిటిపల్లి ఐటీ కం ఎనర్జీ పార్క్‌లో త్వరలోనే వందలాది ఉద్యోగాలు లభిస్తాయన్నారు. మంత్రి పర్యటనతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొన్నది. కాలనీవాసులు మంత్రిని కలిసేందుకు, సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూయించారు. తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న మనుమండ్ల ఇంటికి మంత్రి వెళ్లారు. వారిని ఆప్యాయంగా పలుకరించారు. కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చినా తనను సంప్రదించాలని హామీ ఇచ్చారు.



డబుల్ ఇండ్ల లబ్ధిదారులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఖాళీ..**

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అయితున్నాయని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కానీ, 70ఏండ్లు పాలించిన కాంగ్రెస్ కానీ చేసిందేమీ లేదన్నారు. మహబూబ్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం రూరల్ మండలం పోతన్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తే ప్రతి ఒక్కరికీ గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా డైరెక్టర్ ఆంజనేయులు,నాయకులు శ్రీనివాస్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఖాదర్, వెంకటేశ్ పాల్గొన్నారు..

# శాంతియుతంగా ఉత్సవం జరుపుకొందాం..

**- హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

**- హాజరైన మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** నేడు దేశంతోపాటు, ప్రపంచ వ్యాప్తంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నారని, అందులో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలో జయంతి జరుపుకోవడం చాలా సంతోషదాయకమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల పరిధిలోని కిష్టంపల్లి వద్ద ఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ శోభాయాత్రను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎస్పీ నరసింహతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ఉత్సవం జరుపుకోవాలని కోరారు. హనుమాన్ కృపతో తెలంగాణ, పాలమూరు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కొన్నేండ్లుగా నిమ్మబావి గడ్డ నుంచి శోభాయాత్రను నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా, శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ఉత్సవాలు నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు, ప్రజలు శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమ్మబావి గడ్డ నుంచి నేతాజీ చౌరస్తామీదుగా న్యూ బస్టాండ్ వరకు అత్యంత వైభవంగా శోభాయత్ర సాగింది. వందలాది మంది భక్తులు యాత్రను అనుసరిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరవీందర్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి,నందకిషోర్, చైతన్య చౌహాన్, లత, ఉమాశంకర్, దేవా, సతీష్, నాయకులు రామ్మోహన్, నాగిరెడ్డి, ఇమ్ము, శ్రీకాంత్,శంకర్‌నాయక్,బీకేఆర్, చెన్నకేశవులు, విశ్వహించూ పరిషత్, హిందూవాహిని సభ్యులు పాల్గొన్నారు.



శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



శోభాయాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

## ఆంజనేయుడు భక్తికి, బలానికి ప్రతీక..!

**- హనుమాన్ జయంతి వేడుకల్లో పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఆంజనేయస్వామి భక్తికి, బలానికి, ధైర్యానికి ప్రతీక అని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీగుట్టలో కోయిలకొండ క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొని రూ.28.70లక్షలతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. బ్రాహ్మణవాడిలోని ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీనివాసకాలనీలోని అభయవీరాంజనేయ స్వామి దేవాలయంలో, మర్లులోని అంజనాద్రి నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో, మోనప్పగుట్టలోని ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. అభిషేకాలు,అర్చనలు,హనుమాన్ చాలీసా పఠనాలతోపాటు ప్రత్యేక హోమాల్లో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఏటా హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, శోభాయాత్రకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టీడీ గుట్టలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. హనుమంతుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు,వైస్ చైర్మన్ గణేశ్, కౌన్సిలర్లు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రంజాన్ పండుగకు ఏర్పాట్లు చేయాలి..

**- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రంజాన్ పండుగ ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది రంజాన్ మాసంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా శానిటేషన్, తాగునీరు, లా అండ్ ఆర్డర్, రంజాన్ కానుకల పంపిణీ,ఇఫ్తార్‌విందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిళ్లు పట్టణంలో దుకాణాలు తెరిచి ఉంటాయి కాబట్టి ఎలాంటి ఇబ్బదులు లేకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఆర్డీవో అనిల్‌కుమార్, డీపీవో వెంకటేశ్వర్లు, ఎస్ఈ మూర్తి, తాసిల్దార్లు లక్ష్మీనారాయణ, జ్యోతి, పార్థసారధి పాల్గొన్నారు.

## రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం..

**- రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు**

**- హాత్ సే హాత్ జోడో యాత్రలో డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మధుసూదనరెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మండల పరిధిలోని పోతన్‌పల్లి గ్రామంలో హాత్ సేహాత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పథకాలు గడపగడపకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగాను ఆడబిడ్డలకు సిలింగర్ భారం తగ్గిస్తామని, రూ.500లకే సిలిండర్ అందజేస్తామన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామన్నారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకుసాగారు. పేద ప్రజలకు హస్తం అండగా ఉంటుందన్నారు. అంతకముందు బొక్కలోనిపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గోవిందు జిఎంఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్,సంజీవ్‌ముదిరాజ్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంతరాఘవేందర్‌రాజు, నాయకులు అనిమధుసూదన్‌రెడ్డి,సాయిబాబా, సిరాజ్‌ఖాద్రి,బెనహర్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లు నర్సింహారెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.



## పాలమూరులో వైభవంగా శోభాయాత్ర..!

**- వేలాదిగా పాల్గొన్న భక్తులు, నిర్వాహకులు**

**- ఆకట్టుకున్న నృత్యాలు**







**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. వేలాది మంది భక్తుల నడుమ యాత్ర అట్టహాసంగా సాగింది. ఈసందర్భంగా కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేసిన శోభాయాత్రను ప్రారంభించారు. నృత్యం చేసి మరింత ఉత్సాహపర్చారు. ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చర్యలు తీసుకున్నారు. యాత్ర సాఫీగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.



# అంగన్‌వాడి సేవలు బయటికి కనిపించని అద్భుతమైన సేవలు..

**ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి**
**అంగన్‌వాడీలను బలోపేతం చేస్తే అద్భుతమైన ఫలితాలు**
**అంగన్‌వాడి సేవలను సద్వినియోగం చేసుకుంటే సమాజంలో**
**అనారోగ్య సమస్యలు అరికట్టవచ్చు**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



ఉద్యోగులను సన్మానిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే



సమావేశానికి హాజరైన అధికారులు

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** సమాజంలో అంగన్‌వాడి ద్వారా చేస్తున్న సేవలు పైకి కనిపించవు కాని అవి సమాజహితం కొరకు అమోఘమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కొనియాడారు. గురువారం ఉదయం నారాయణపేట నియోజకవరంలోని అందరు ప్రజా ప్రతినిధులు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలతో స్థానిక జెబి శెట్టి ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అంగన్‌వాడి సేవలు వారికి ప్రజాప్రతినిధుల నుంచి కోరుతున్న సహకారంపై సదస్సులో కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చాలా మందికి రక్తహీనత, అనారోగ్యం , అవసరమైన చురుకుదనం, తెలివితేటలు వంటి రుగ్మతలతో బాధపడుతుంటారన్నారు.ఇదంతా ఒక కాల చక్రం మాదిరి తిరుగుతుందన్నారు.ఈ అనారోగ్య రుగ్మతలను అరికట్టడానికి అంగన్‌వాడి కేంద్రంలో సేవలు చేస్తున్నారన్నారు.గర్భిణీలకు గుడ్లు, పౌష్టికాహారం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, సమయానికి టీకాలు ఇప్పించడం, ప్రసవం తర్వాత 6 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం, టీకాలు, ఆట పాటల ద్వారా విద్య నేర్పుతూ పాఠశాలకు వెళ్లి చదువుకోవడానికి మానసికంగా పిల్లలను సిద్ధం చేస్తున్నారన్నారు. అలా ఎదిగిన పిల్లలు భవిష్యత్తులో చాలా హుషారుగా తెలివి తేటలతో విద్యలో రాణిస్తారన్నారు. కానీ పిల్లల గర్భంలో ఉన్నప్పుడే గ్రామాల్లో గర్భిణీలు కూలి ఇతర వ్యవసాయ పనులు చేసుకుంటూ సరైన పౌష్టికాహారం లేకుండా రక్తహీనతకు గురవుతున్నారని తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చి సిజేరియన్ కావడం, పుట్టిన పిల్లలు అనారోగ్యంతో ఉండటం,తల్లులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. అదేవిధంగా కొంతమంది బాల్య వివాహాలు చేయడం తద్వారా తల్లి బిడ్డకు అనారోగ్య సమస్యలు పుట్టిన పిల్లలు వయసుకు తగ్గర ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు లేకుండా ఉంటున్నారన్నారు. ఇలాంటి అన్ని ఆరోగ్య సమస్యలకు ముగింపు పలకడానికి అంగన్‌వాడి సేవలు సద్వినియోగం చేసుకోవడం ఒక్కటే మార్గమన్నారు. జిల్లాలో అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు చాలా బాగా పనిచేస్తున్నారని వారి సేవలను ప్రశంసించారు. అయితే గ్రామాల్లో గర్భిణీలు పనికి వెళుతూ పాలు, గుడ్లు, పౌష్టికాహారం తీసుకోవడానికి అంగన్‌వాడి కేంద్రాలకు వెళ్లడం లేదన్నారు. పోనీ ఇవ్వన్ని ఇంటికి పంపిస్తే పాలతో కుటుంబం అంతా చాయ్ కాచుకుని తాగడం, గుడ్లను ఆమ్లెట్ చేసుకుని అందరు తినడం జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు భాగస్వాములై ముందుకు వస్తే ఎంత మంచి అద్భుతాలు సాధించగలమో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో చూడటం జరిగిందన్నారు. అందుకే సమాజహితం కోసం ఇంతమంచి సేవలు అందిస్తున్న అంగన్‌వాడి సేవలను మరింత బలోపేతం చేసి సద్వినియోగం చేసేందుకు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించడం, ప్రతి బుధవారం 10 నిమిషాల అంగన్‌వాడి సమావేశంలో పాల్గొని సమస్యలు తెలుసుకోవడం వాటిని అధికారులతో సమన్వయపరచుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తే తక్కువ సమయంలోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీసుకురావచ్చన్నారు. ఇందుకు జిల్లాలోని ఏ అంగన్‌వాడి కేంద్రంలో అయిన సరే ప్రజాప్రతినిధులు మౌలిక వసతులు కల్పించేందుకు ముందుకు వస్తే వారు ఖర్చు చేసేమొత్తంలో సగం నిధులు తన సిబిఎఫ్ నిధుల నుండి మంజూరు చేసానతనని హామీ ఇచ్చారు. అంగన్‌వాడి సేవలను ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేయాలని ప్రజా ప్రతినిధులను కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపే జిల్లా కొత్తగా చివరగా ఏర్పడినప్పటికి ప్రజా ప్రతినిధుల కృషి, అదికారుల సహకారం సమన్వయంతో రాష్ట్రంలో అన్ని రంగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలుస్తున్నామని సగర్వంగా తెలియజేశారు. అంగన్‌వాడి సేవలు ఏవిధంగా పని చేస్తున్నాయి. వాటి ఫలితాలు ఏ విధంగా ఉన్నాయి, ప్రజా ప్రతినిధుల సహకారం అందిస్తే ఎలాంటి అద్భుతాలు చేయగలమో తెలపడానికి ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్‌ను జిల్లా సంక్షేమ అధికారిని ప్రశంసించారు. అంగన్‌వాడి టీచర్ ఇంట్లో ఒక తల్లి మాదిరిగా పిల్లలకు ఆట పాటల ద్వారా లాలించడం, సమయానికి గుడ్లు, పౌష్టికాహారం అందించడం బాలామృతం తినిపించి పిల్లలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్ది విద్యను సైతం అందిస్తుందన్నారు. అయినప్పటికిని ప్రజలకు సరైన అవగాహన లేక అంగన్‌వాడిలను చాలా చులకనగా చూస్తారని అన్నారు. ఇకనుండి ఈ నియోజకవర్గంలోని అన్ని వార్డులు,గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు తమవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చి అంగన్‌వాడి కేంద్రాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి సేవలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఏ గ్రామ పంచాయతీకి అంగన్‌వాడి భవనం అడిగిన తన నిధుల నుండి 15 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇంకా ఎవరు అడిగిన ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఎక్కడైనా అనాధ పిల్లలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అనాధ పిల్లలను గురుకులాల్లో సీటు కల్పించి చదివిస్తామని తెలియజేశారు. అనంతరం ఉత్తమ సేవలందించిన కొత్తపల్లి అంగన్‌వాడి టీచర్, విద్యాశాఖలో పని చేస్తున్న పద్మజ, సచ కేంద్రం లీగల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కవిత, జిల్లా సంక్షేమశాఖ ఉద్యోగిని భారతిలకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. సమావేశంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గందె అనసూయ,వైస్ చైర్మన్ హరినారాయణ భట్టాడ్, జడ్పీ వైస్ చైర్మన్ సురేఖ,జడ్పిటిసిలు, ఎంపిపిలు, పంచాయతీ సెక్రెటరీలు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## హనుమంతుడి సైన్యంలా బీజేపీ కార్యకర్తలు..

**- బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్6, ప్రభాతవార్త:** భారతదేశ రక్షణ, ప్రజల సంక్షేమం కోసం కంకణ బద్ధులై భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు హనుమంతుడి సైన్యంలా ప్రతి నిత్యం కృషి చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనలో బందీ అయన తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరేందుకు ప్రజల పక్షాన నిలబడిన బీజేపీ నాయకులపై దాడులు చూస్తుంటే నిస్సుగ్గగా ఉందన్నారు. నిరంకుశ కల్వకుంట్ల పాలన నుంచి తెలంగాణను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా పార్టీ నిబంధనల మేరకు పనిచేస్తామని కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యం, కృష్ణవర్ధన్‌రెడ్డి, కిష్ట్యా నాయక్, నాయకులు పాండు రంగారెడ్డి, ఎన్‌పీ వెంకటేశం, అచ్చుగట్ల అంజయ్య, నారాయణ యాదవ్, పద్మనేని, విజయలక్ష్మి, నిరంజన్, అమ్మ, నాగరాజు, సంపత్‌కుమార్, వేణు, మహేశ్, మయూరినాథ్ పాల్గొన్నారు.



## ఖిల్లాలో ఘనంగా హనుమాన్ జయంతి..

**ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గంగపుత్ర కాలనీ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, దీపదూప నైవేద్యాలు సమర్పించారు. పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామి వారి ప్రతిమతో ట్రాక్టర్‌లో ఉంచి ఊరేగింపుగా బాజా భజంత్రీలతో గ్రామంలోని అన్ని కాలనీల చుట్టూ తిరుగుతూ జై హనుమాన్ జై బజరంగ్ బళి నినాదాలతో స్వామి వారిపై భక్తి చాటుకున్నారు. కుమ్మరి వీధి మజీద్ దగ్గర మైనార్టీ నాయకులు హనుమాన్ జయంతి ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు పండ్లు ఫలాలు అందించి. భక్తికి మతాలు అడ్డుకావని తలిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్యామ వెంకటరమణ, బీఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ జిల్లా అధ్యక్షుడు విక్రమ్, క్యామ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ గోపాల్, లింగస్వామి పట్టేల్, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ యాదవ్, వార్డు సభ్యులు అజీమ్, గౌస్, ముజాహిద్ షకీల్, సాధిక్ పాష, పంచర్ బాబా, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఖిల్లాలో బీజేపీ జెండావిష్కరణ..

**ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** బీజేపీ 44ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్ స్థానిక బస్టాండ్ ఆవరణలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాలను మలుపు తిప్పుతూ అనేక మంది కార్యకర్తలను తయారు చేస్తూ 2ఎంపీ స్థానాల నుండి దేశ రాజకీయాల్లో 303కు పైగా ఎంపీ స్థానాలను సాధించుకొని అధికారంలోకి వచ్చి దేశంలోనే పార్టీ సభ్యత్వంలో నెంబర్ 01స్థానంలో ఉండి దేశ రాజకీయాలను మలుపు తిప్పి ప్రజల్లో దీటైన ముద్ర వేసుకొని 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం మా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ శక్తి కేంద్ర ఇంచార్జీ ఈశ్వరయ్య, బూత్ అధ్యక్షుడు హేమంత్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వీపనగండ్లలో బీజేపీ పార్టీ జెండావిష్కరణ..

**వీపనగండ్ల, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు రాకేష్ యాదవ్ మాట్లాడుతూ ముందు దేశం, తరువాత పార్టీ చివరికి నేను అనే ఆలోచనతో భారతమాత సేవలో తరిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులకు బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆవుల నారాయణ, మండల ఉపాధ్యక్షుడు విష్ణు, రాణ ప్రతాప్ యాదవ్, ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు చారి, నాయకులు సురేష్ యాదవ్, జగదీశ్ గౌడ్, పురేందర్ గౌడ్, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి నేడు ఎమ్మెల్యే రాక

**కోయిల్‌కొండ, ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రారంభించడానికి నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి నేడు మండలానికి రానున్నారని మండల ఎంపిపి శశికళ భీంరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా మండలంలోని అనంతపూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, అక్కడి నుంచి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో సిసి రోడ్ల ప్రారంభోత్సవం, లింగుపల్లి గ్రామంలో క్రీడా ప్రాంగణం, వాటర్‌ట్యాంక్, సిసి రోడ్ల ప్రారంభోత్సవం గావించి వీరంపల్లి గ్రామానికి చేరుకుని అక్కడ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించి వాటర్ ట్యాక్, సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం గార్లపాడు గ్రామంలో సింగిల్‌విండో కార్యాలయ భవనానికి భూమిపూజ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన ఇప్పటూర్ ఎంపిటిసి తనయుడు

**నవాబ్‌పేట, ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** మండలంలోని ఇప్పటూర్ గ్రామ పంచాయతీలోని చౌటపల్లికి చెందిన మరికంటి రాంచంద్రయ్య (70) మరణించాడు. వారి మృతికి సంతాపం తెలిపిన ఇప్పటూర్ నవనీత్‌రావు పరామర్శించి రూ. 5116ల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు రామస్వామి, శంకర్, రవిగౌడ్, కూచూరి లక్ష్మయ్య, ఆంజనేయులుగౌడ్, మల్లేష్‌గౌడ్, పత్తి ఆంజనేయులు, చెటమోని చెన్నయ్య, లింగమయ్యగౌడ్, రాజాపురం బుచ్చయ్య, డా. నాయబ్ బాబా, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ కె. మహేష్, కొడిగంటి యాదయ్య పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం..

**కొత్తకోట, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో ఉన్న శ్రీదత్త కోటిలింగేశ్వరాలయంలో గురువారం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా శివలింగానికి అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కండక్టర్ శేఖరయ్య, అర్చకులు జగదీశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# విధులపట్ల అంకితభావంతో పనిచేయాలి..

**వార్షిక తనిఖీల్లో భాగంగా చిన్నంబావి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ రక్షిత కె మూర్తి..**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం వనపర్తి జిల్లా పరిధిలోని చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ లో ఉన్న కేసులు దర్యాప్తు వివరాలను చిన్నంబావి ఎస్సై ఎ.వస్త్రం నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో రోజూవారీగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్, మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, బ్లూ కోర్టు డ్యూటీ వారిని 100 డయల్ కాల్స్‌ను ఏ విధంగా పరిశీలిస్తారని స్వయంగా కానిస్టేబుల్ లతో మాట్లాడారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిసెప్షన్ కౌంటర్ ను సందర్శించి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం నమోదు చేసిన రిసెప్షన్ డైరీని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధులపట్ల అంకితభావంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్దంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాద్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. చిన్నంబావి మండలంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించిన వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమమారనగంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ కెమరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్యపరచాలని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ 100 ద్వారా తెలుపవచ్చు అని సూచించారు.

ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో బాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జీలు, పాత నేరస్థులు తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, యువకులకు గ్రామాల వీపీఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా నూతన పోలీస్ స్టేషన్ భవన్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరగా పనులు మొదలు పెట్టాలని ఎస్సై కి తెలపడం జరిగింది. ఈ సమావేశంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులతో గౌరవవందనం స్వీకరిస్తున్న ఎస్పీ రక్షిత కె మూర్తి



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ

# రాజకీయ క్రీడగా మారిన పేపర్ లీకేజీలు..

**అమరచింత, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** అమరచింత మార్క్స్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి కె.సూర్యం మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష పత్రాలు లీకేజీ బీజేపీ. బీఆర్ఎస్ రాజకీయ క్రీడగా మారి, లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమైపోయిందని అన్నారు. లీకేజీ లకు ప్రధాన సూత్రదారులు, పాత్రధారులు ఎవరో నిగ్గు తేల్చడానిరి సిట్టంగ్ జడ్జితో విచారణ జరిపించాలని, మొత్తం తీవ్రమైన ఈ సమస్యను పక్కదారి పట్టి రాజకీయ క్రీడ, పోలీసు క్రిమినల్ కేసులు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ మధ్య పోరాటంగా మారడం శోచనీయం అని అన్నారు. బండి సంజయ్ రాజకీయ క్రీడ, రాజకీయ అవకాశవాదం, ఈ లీకే.ఈల వ్యవహారాన్ని రక్తికట్టించిందని అన్నారు. ప్రభుత్వం, సూత్రదారులు ఎవరో అర్థం కాకుండా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. బండి సంజయ్ ప్రభుత్వాన్ని బాద్యులుగా చూపిస్తుంటే, ప్రభుత్వం బండి సంజయ్‌ను, బీజేపీ బాద్యులుగా చూపిస్తున్నారని అన్నారు. అసలుసూత్రదారులు, పాత్రదారుల గురించి నిరుద్యోగులకు తెరమరుగు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ రాజకీయ క్రీడను ఆపి, లక్షలాది మంది జీవాతాలతో ఆటలాడుకుంటున్న లక్షలాది మంది తల్లిదండ్రులను టెన్షన్ కు గురిచేస్తున్న ఈ లీకేజీల మూలాన్ని స్పష్టంగా కనిపెట్టి నిందితులను కఠినంగా శిక్ష పడేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపందా పార్టీ డివిజన్ నాయకులు సీ.రాజు, మండల నాయకులు ఎసామెలు, బి.చింతలన్న, జిలానిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కె.సూర్యం

# పాత మద్దిగట్లను మరవొద్దు..

**శాస్త్రసయుక్తంగా, సాంప్రదాయబద్దంగా పూజలు జరగాలి.. పురోహితుడు బలిజ బుచ్చిలింగం**

**పెద్దమందడి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** గ్రామంలో ఏ పూజలు జరిగిన సాంప్రదాయబద్దంగా, శాస్త్రయుక్తంగా నిర్వహించాలని మద్దిగట్ల గ్రామానికి చెందిన పురోహితుడు బలిజ బుచ్చిలింగం తెలిపారు. గత రెండు రోజుల క్రితం కొత్త మద్దిగట్ల గ్రామంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించడం జరిగిందని అన్నారు. పాత మద్దిగట్ల గ్రామంలో ఉన్న శివాలయం, ఆంజనేయస్వామి, బొడ్రాయి లకు ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని మొదటగా గ్రామం పాత మద్దిగట్ల నుండే ప్రారంభమై విస్తరించి కొత్త మద్దిగట్ల గా అవతరించిందని, ఇక్కడి విగ్రహాలను పూజించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలిపారు. మంగళవారం కొత్తమద్దిగట్ల గ్రామంలో గత ఏడాది నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో హోమాలు పూజలు నిర్వహించి బుధవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని రాత్రి మద్దిగట్ల గ్రామంలో ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించడం జరిగిందని బుచ్చిలింగం తెలిపారు.



మొక్కులు సమర్పించుకుంటున్న పురోహితు బుచ్చిలింగం

# ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

**ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.రజిని..**

**వనపర్తి రూరల్, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని నూతనంగా రూపుదిద్దుకొన్న మతాశిశు ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి సీనియర్ సివిల్ జడ్జి వి.రజిని అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి పట్టణ శివారులోని ఎమ్‌సీహెచ్ ఆసుపత్రిలో రోగులకు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నివసతులతో ఏర్పాటైనా ఈ ఆసుపత్రిలో గర్భవతులు, బాలింతలు పిల్లలకు వైద్య సేవలు అందుతున్నాయని ఈ సేవలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత సేవలతో పాటు వసతులు కల్పించబడ్డాయని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణం నుంచి ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉత్తరయ్య, నరేందర్, ప్రవీణ్, కృష్ణయ్య, వైస్ ప్రెసిడెంట్ ఆసుపత్రి వైద్యులు ఇబ్రహీం, రాజ్ కుమార్, డీసీహెచ్ఎస్, ఆర్ఎమ్ బంగారయ్య, వంశీ, జయసింహ రెడ్డి, సోని, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.




ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# విగ్రహావిష్కరణకు ప్రతి నియోజకవర్గం నుండి హాజరయ్యేలా చూడాలి..

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 125 అడుగుల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గం నుండి 300ల మందిని హాజరయ్యే విధంగా చూడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె వివరిస్తూ అంబేద్కర్ జయంతి రోజున హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన 125అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణను రాష్ట్రముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారని ఈచారిత్రక కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గం నుండి ఆరు బస్సుల్లో 300లమంది చొప్పున మధ్యాహ్నం. 1.30 గం.ల వరకు సభాస్థలికి చేరుకునే విధంగా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.

# విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర

**మక్తల్, ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** పట్టణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర చత్రపతి నగర్ శివాలయం నుండి ప్రారంభం చేయడం జరిగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అశ్వాల రథంపై 11 అడుగుల ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహమును ఏర్పాటు చేసి పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరంసామూహికంగా రామనామ సంకీర్తనలు హనుమాన్ చాలీసా పఠించడం జరిగింది. ఈసందర్భంగా ముఖ్యవక్త విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా అర్చక పురోహిత్ ప్రముఖ్ రామకృష్ణశర్మ మాట్లాడుతూ హనుమంతుడు ధర్మానికి ప్రతీక అని, రామునికి అత్యంత ప్రియమైన విశ్వాస పాత్రుడుగా, రామ బంటుగా, నిరంతరం రాముని సేవలో ఉంటూ సీత అన్వేషణలో శ్రీరామచంద్రునికి అండగా ఉన్నారని చెప్పారు.

# వనపర్తిలో అంబరాన్నంటిన హనుమాన్ శోభాయాత్ర

**ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన.. వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి మెగారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం హనుమాన్ జయంతి శోభాయాత్ర ఘనంగా జరిగింది. పట్టణంలోని చింతల హనుమాన్ నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర పట్టణంలోని పురవీధుల గుండా అంగరంగ వైభవంగా కొనసాగింది. చిన్నారుల నృత్యాలు యువత డ్యాన్సులు హిందూ భక్తబృందం ఆధ్వర్యంలో కోలాటాలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పట్టణం రాజీవ్‌కులం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారుల నృత్యాలు మహిళలను హిందూ భక్తులను మంత్ర ముగ్దులను చేశాయి. పెద్దమందడి ఎంపిపి మెగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి శోభాయాత్రలో పాల్గొన్నారు. యువత పెద్ద ఎత్తున తరలి రావడంతో పట్టణంలో కాషాయ జెండాలు రెపరెపలాడాయి. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్‌రెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, పెద్దమందడి మాజీ అధ్యక్షులు ఐటిక్యాల సత్యరెడ్డి బి.కృష్ణ పాల్గొన్నారు.



## ఆపన్నహస్తం 'సహాయ'

**- రక్తదానం చేసి ప్రాణాలు నిలుపుతున్న ఫౌండేషన్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారికి సమయానికి రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న ఎందరికో సహాయ ఫౌండేషన్ ఆపన్నహస్తం అందిస్తున్నది. అందులో భాగంగా గురువారం హైదరాబాద్‌లోని 8ఏండ్ల చిన్నారి రితిక అనారోగ్యంతో జూబ్లిహిల్స్‌లోని రెయిన్ బో దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈక్రమంలో పాపకు ఆపరేషన్ చేయాల్సి ఉండగా రక్తం అవసరం ఉండడంతో సహాయ ఫౌండేషన్ సభ్యురాలు సాయిలక్ష్మీయాదవ్ రక్తదానం చేసి నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు టంకరి శివప్రసాద్ తెలిపారు. సమయా నికి రక్తదానం చేస్తూ ప్రాణాలు నిలుపుతున్న ఫౌండేషన్ సభ్యులను పలు వురు అభినందిస్తున్నారు.



రక్తదానం చేస్తున్న సాయిలక్ష్మీయాదవ్

## క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం పాతబజార్ గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కౌన్సిలర్లు నందకిషోర్, కోట్ల ప్రశాంత్ రెడ్డి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా బీజేపీ పార్టీ అవిర్భావ దినోత్సవం

**కల్వకుర్తి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 ఏప్రిల్ 6వ తేదీన బీజేపీ పార్టీ అవిర్భావించిందని, పార్టీ పుట్టినప్పటి నుంచి నేటి వరకు అలుపెరుగని పోరాటాలు చేస్తూ గ్రామ, రాష్ట్ర, జాతీయ సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో అదే విధంగా కల్వకుర్తి మండలంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బీజేపీ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, దుర్గప్రసాద్, శేఖర్‌రెడ్డి, రవిగౌడ్, విజయ్, పర్వతాలు, సురేందర్, సంతుయాదవ్, శ్రీకాంత్, రామాంజనేయులు, శ్రీకాంత్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## వాసవీ, వనితాక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**కల్వకుర్తి, ఏప్రిల్06, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్‌నగర్ లోని ఆంజనేయస్వామి దేవాలయంలో వాసవీక్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు చల్లని మజ్జిగను అందించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, నాయకులు తలసాని కిశోర్‌రెడ్డి, వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీ లక్ష్మి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ లక్ష్మీ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి ధనలక్ష్మి, అశోక్, భక్తులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**వెల్దండ, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పొనుగోటి రవీందర్‌రావుతో పాటు గ్రామ సేవా సమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో నాగరాజుగౌడ్, వెంకటయ్య, రవీందర్, బాలరాజు, బాలస్వామి, అర్జున్, బాలచంద్రయ్య, నర్సింహ్మా, జంగయ్య, వీరేందర్, రామస్వామి, బాలరాజులతో పాటు ఉన్నారు.

## చికిత్స పొందుతున్న సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**వెల్దండ, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సర్పంచ్ వెంకటమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర...

**అయిజ, ఏప్రిల్06 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతిని పురస్క రించుకుని గురువారం పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో వెలిసిన అభయాంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి పట్టణ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహిం చారు. ఇందులో హిందూ పరిరక్షణ సమితిసభ్యులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హిందూ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలు, జై శ్రీరామ్ నినాదంతో శోభయాత్రను విజ యవంతం చేశారు. అంతకు ముందు అమ్మ భవాని దేవాలయంలో శోభాయాత్రకు సంబంధించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఎస్సీ కాలనీలో గల ఆంజనేయస్వామి విగ్రహానికి దేవాలయం ఏర్పా టు కొరకై లక్ష 25 వేల రూపాయలు చందా ప్రకటించారు. కార్య క్రమంలో పట్టణ, మండల పరిసర గ్రామాల హిందూ యువకులు, బిజెపి నాయకులు విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఆర్ఎస్ఎస్ కార్య కర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేట్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఇంటగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మె ల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత సీఎం కెసిఆర్ సహకారంతో గద్వాలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెజ్, నాన్‌వెజ్, సూపర్ మార్కెట్, కిరాణం, జనరల్ స్టోర్‌తో పాటు ఇతరత్రా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సం బంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్‌కేశవ్,ఎంపిపి రాజారెడ్డి, కౌన్సిలర్ శ్రీను,మల్దకల్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి,బిఆర్‌ఎస్ నాయకులు భగీరథ,వంశీ, కురుమన్న పాల్గొన్నారు.

## కొండ ప్రశాంత్‌రెడ్డికి సన్మానం



**దేవరకద్ర,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డిని ఎస్‌ఎల్వీ ఆడ్స్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వహకులు గుముడాల కిషోర్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా ఆయనను ఈ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేపీఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**దేవరకద్ర,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్‌ను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే ఆలకు ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ నిర్వహకులు గుముడాల కిషోర్‌గౌడ్,చంద్రశేఖర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించి మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలం పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు మన్నూరు బాల్‌రాజ్,మూడా సభ్యుడు కరణం రాజు.దేవరకద్ర పీఏసీఎస్ ఛైర్మెన్ నరేందర్‌రెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సకిలాల శివరాజ్,నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, తుమ్మల శేఖర్‌రెడ్డి, కొండారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి.కొండారెడ్డి,సత్యంసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రైతుబీమా చెక్కు అందజేత



**దేవరకద్ర,ఏప్రిల్6 ప్రభాతవార్త:** దేవరకద్రలో గురువారం భాధిత కుటుంబానికి రూ.5లక్షల రైతుభీమా చెక్కును బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. పట్టణానికి చెందిన మాలనాగరాజు ఇటీవల మృతి చెందారు. అయితే మృతుడికి ప్రభుత్వం రైతు భీమాను మంజూరు చేసింది. అట్టి రైతు భీమా చెక్కును ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు మృతుడికి భార్య సువర్ణకు మండల బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలం పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరిశ్రీకాంత్‌యాదవ్,వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ విజయ వెంకటేశ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మన్నూరు బాల్‌రాజ్,మూడా సభ్యుడు కరణం రాజు. నాయకులు నరేందర్‌రెడ్డి,తుమ్మల శేఖర్‌రెడ్డి,సత్యంసాగర్,కొండ భాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** బిజెపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పార్టీ జెండా ఆవి ష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే 18 కోట్ల అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న పార్టీ బిజెపి పార్టీ అనేక మంది కార్యకర్తలను తయారుచేస్తూ, 2 ఎంపి స్థానాల నుండి దేశ రాజకీయాల్లో 350కి పైగా ఎంపి స్థానాలను సాధించుకుని అధికారంలోకి వచ్చి, దేశంలోనే పార్టీ సభ్యత్వంలోనే 1వ స్థానంలో ఉండి,దేశ రాజకీయాలను మలుపుతిప్పి, ప్రజలలో చెరగని ముద్ర వేసుకుని 44వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా దేశ, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, ఓటర్లకు, నాయకులకు,ప్రజలకు భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డంకృష్ణారెడ్డి,జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు కబీర్‌దాస్, నరసింహ, మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గీతరెడ్డి, రామకృష్ణ,టిఆర్‌ఎస్ జగదీష్,మోహన్, రాంప్రసాద్, రామకృష్ణ, నరసింహ, బాలరంగ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర

**ధరూర్,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పార్థసారథి దేవాలయం నుండి పురవీధుల గుండా హనుమాన్ పల్లకి సేవ కొండేటి ఆంజనేయస్వామి దేవాలయం వరకు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. కొండేటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ రథోత్సవాన్ని నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైభవంగా కల్యాణ మహోత్సవం

◆సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం ◆అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు ◆భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు



మన్యంకొండలో స్వామి వారి కల్యాణమహోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**దేవరకద్ర,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు.ఈ సందర్భంగా పురోహితుల వేధ మంత్రాల మధ్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈకళ్యాణ ధారణ తిలకించిభక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది.అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలం బ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు:** మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు.ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి,తేజ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలి

■వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



మిషన్ భగీరథ పనులు తనిఖీ చేస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం గోపాల్‌పేట లోని మిషన్ భగీరథ పథకానికి సంబందించిన వాటర్ ట్యాంకులు ఇతర పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంజనీరులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ, డీఈ, ఇంజనీర్లు పాల్గొన్నారు.

### ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ భవన నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు రైతులకు అనువైన స్థలంలో ఏర్పాటు చేసిన సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం వనపర్తిలో నిర్మించిన సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సౌకర్యాలు తదితర వసతుల గురించి తెలుసుకున్నారు. మైనర్ పనులు పూర్తి చేసి త్వరగా ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విక్రం సింహారెడ్డి, మార్కెటింగ్ అధికార సర్వాన్ సింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలి

■ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అమరచింత,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధి సహకరించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధికారులను కోరారు. గురువారం అమరచింత మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చుక్క మాలతి అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి నీరు అందించాలనే లక్ష్యంతో ప్రజలకు తాగునీరు అందించాలని ప్రభుత్వం పని చేస్తుందని, మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యం వల్ల గ్రామాలకు నీటి సరఫర చేయడంలేదని, తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. వివిధ గ్రామాల్లోప్ల సర్పంచులు పనులు చేసిన అధికారులు బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదని, చేసిన పనులకు ఈజీఎస్ నిధుల నుండి బిల్లులు ఇవ్వాలని అధికారులు తెలిపారు. అలాగే ఉపాధి పనులను లిఫ్ట్ కాల్వలను శుభ్రపరచాలని, ప్రభుత్వం 260 ఉపాధి పనులకు చేపట్టిన చేప్తున్న అధికారులు నిర్లక్ష్యం వల్ల పనులు చేపట్టడం లేదని గ్రామాల్లో కూలీలకు, పని కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, మార్కెట్ ఛైర్మెన్ ఎస్.ఎస్.రాజు, జడ్పీటీసీ సరోజ, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మంచి ఆహారంతో పాటు వ్యాయామం తప్పనిసరి

● సీనియర్ జడ్జి శ్రీనివాస్




మాట్లాడుతున్న సీనియర్ జడ్జి శ్రీనివాస్

**మక్తల్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** ప్రస్తుత జీవన శైలిలో ప్రతిఒక్కరి ఆరోగ్యానికి మంచి ఆహారంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయడం తప్పనిసరి చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ అన్నారు. ఈనెల 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జి శ్రీనివాస్

ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి వైద్యారోగ్యశాఖ ప్రజలకు మంచి ఆహారాన్ని తీసుకుంటూ, ప్రతిరోజు కొంత సమయాన్ని యోగ వ్యాయామాలపై నిర్వహించేలా విస్తృతమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ, ఆసక్తి, బాధ్యత, సంకల్పం కలిగి మంచి జీవన శైలితో సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరోజు నడకతో మొదలై యోగ, ఆట,పాటల ద్వారా జీవనశైలిలో మార్పు వస్తే గుండెజబ్బులు, పక్షపాతం,బిపి,షుగర్ వంటి జబ్బులు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రతిరోజు తీసుకునే ఆహారంలో మార్పుల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందుతున్నార న్నారు.అందుకు ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను స్వీకరించాలని సూచించారు. అనంతరం చిల్డ్రన్ ఆసుపత్రిలో విద్యార్థినిల ద్వారా రోగులకు పండ్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంజిత్, స్టాఫ్ నర్సు సూపరింటెండెంట్ సరోజ న్యాయవాది నందు నామాజీ, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపడమటి అంజన్నస్వామి జన్మదినోత్సవ వేడుకలు





భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉట్కూర్,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన శ్రీవ్యాసరాయల మహర్షిచే శ్రీ పడమటి ఆంజనేయస్వామి జన్మదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి వేకువజామునే ఆలయ అర్చకులు నరసింహచారి జోషి, రవికుమార్ చారి, వేణుగోపాలచారిలచే సుప్రభాతసేవ, గణపతి పూజ, అభిషేకం, పుష్పలంకరణ, మహానైవేద్యం, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి,తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటి మెంబర్ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. రాత్రికి పల్లకిసేవ నిర్వహించారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, దొరల కృష్ణయ్య,పోలీస్ హన్మిరెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎన్.హనుమంతు, రామాంజనేయులు, ఎం.ఆంజనేయులు, నిమ్మకాయల శ్రీనివాస్, రాజమూరయ్య, సప్పటిఆశప్ప,సి.రమేష్, రాజాగౌడ్,హెచ్ నరసింహ, ఆంజనేయులుగౌడ్, నాగిరెడ్డి,దత్తప్ప,అరుణ,లక్ష్మి, కుసుమకుమారి, హేమ,కిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**మక్తల్,ఏప్రిల్6 ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్నెస్వామి ఆధ్వర్యంలో బిజెపి జెండాను ఎగురవేసి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కర్నెస్వామి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో పోరాటాలు, ఎన్నో బలిదానాలు, ఎన్నో ఉద్యమాలు,ఎన్నో త్యాగాలు, పార్టీ బలోపేతం కోసం దశాబ్దాల నుంచి నిరంతరం శ్రమించి తమ జీవితాలను అర్పించిన మహనీయుల స్పూర్తిని చైతన్యంగా తీసుకుని రాబోయే రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకుపోవాలని కోరారు.కార్యక్రమంలో కాచవర్ ఎంపిటిసి సభ్యుడు బలరాంరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బలరాంరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వెంకటగిరి బుగ్గన్న, సుకన్య శేఖర్, వాకిటి నర్సింలు, రాము, విద్యాసాగర్, లొద్ద అంజి,మంగలి శివరాం,మాగనూరు మండల సీనియర్ నాయకులు కనక రాజ్, సంగంబండ ఎంపిటిసి తిమ్మప్ప, కల్లూరి బాబు, జావీద్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాట తప్పని మహనీయుడు శ్రీరాముడు

●విశ్వసనీయత, స్వామి భక్తికి నిదర్శనం ఆంజనేయుడు

●టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్



హనుమాన్ మాలాదారణ స్వాములతో రావుల చంద్రశేఖర్‌రెడ్డి

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి పట్టణంలో చింతలహనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయస్వామి మాలాధారణ స్వాములకు గురువారం అన్నప్రసాద వితరణ కోసం రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ జయంతి కమిటీ సభ్యులు హర్షవర్దన్, శివకృష్ణ, మేఘనాథ్ రావులను సత్కరించారు. హనుమాన్ జయంతి సందర్భంగాఅందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రావుల వెంకటయ్య యాదవ్, అచ్చుతారామారావు, నందిమల్ల అశోక్,రవి యాదవ్,ఆవుల శ్రీను,కొత్త గొల్ల శంకర్, అనిల్, పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం



**అమరచింత,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో ని యూనియన్ బ్యాంకు దగ్గర ప్రతి ఏడాది డీఎమ్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ ఛైర్‌పర్సెన్ వి.మంగమ్మ నాగభూషణంగౌడ్, తహసిల్దార్ షేక్ చాంద్ బాష అన్నారు. గురువారం యూనియన్ బ్యాంకు దగ్గర చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వలన ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌజన్యరెడ్డి, బీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మరడి నరేష్‌రెడ్డి, కలాం పాష, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహగౌడ్,ఆత్మకూర్ మార్కెట్ మాజీవైస్ ఛైర్మెన్ వి.నాగభూషణంగౌడ్, రఫీ, బాలరాజు, సర్పంచ్ గోపిరెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## ఆభరణాల ఊరేగింపు



**అమరచింత,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందిమల్ల గ్రామంలో 3రోజుల పాటు జరిగే చింతలముని స్వామి జాతర సందర్భంగా గురువారం ఆత్మకూర్ ఎస్‌బీఐ బ్యాంకు లాంకర్ లో భద్రపరిచిన ముని స్వామి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పీసీసీ అధికార ప్రతినిధి కేశంనాగరాజు గౌడ్ హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆభరణాల ఊరేగింపు ఉత్సవాల్లో బాణాసంచా కాల్చూతు,భాజా బజంత్రీల మధ్య అంగరంగవైభవంగా ఆభరణాల ఊరే గింపు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, తులసి రాజు, వీరితోపాటు గ్రామస్థులు రాజవర్దన్ రెడ్డి, సత్యారెడ్డి, రాజారెడ్డి, రంగన్న,అరవిందరెడ్డి,బాలరాజు,చంద్రశేఖర్, అమరచింత మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.జి.మహిందర్ రెడ్డి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** నాలుగున్నర లక్షల మంది 10వ తరగతి విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తూ ఎంపీ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ బండి సంజయ్ స్వయంగా 10వ తరగతి ప్రశ్నా పత్రాలను లీక్ కుట్రలో పాల్గొని దొరికిపోయిన నేపథ్యంలో వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో బండి సంజయ్ దిష్టి బొమ్మను వనపర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులు దహనం చేశారు. కేవలం ప్రభుత్వాన్ని బద్నాం చేసి రాజకీయ లబ్ధి పొందాలన్న ఉద్దేశంతో బీజేపీ తెలంగాణ మీద చేసిన కుట్రలను ప్రజలు గమనించాలని, కుట్రదారులను కఠినంగా శిక్షించాలని, బండని బీజేపీ బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు,కాగితాల లక్ష్మీ నారాయణ, పాకనాటి కృష్ణ, నాగన్న కంచెరవి, వినోద్ గౌడ్, ఆవుల రమేష్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంబ సభ్యులకు రావుల పరామర్శ



కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న రావుల చంద్రశేఖర్ రెడ్డి

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం నాయకులు ఆంజనేయులు తల్లి నీలం రాములమ్మ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులకు రావుల ప్రగాఢ సంతాపం తెలిపి మనోధైర్యం కల్పించారు. మాజీ హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ జి.రాములు యాదవ్, తండ్రి తెలుగుదేశం పార్టీ నాయకులు మిరాసిపల్లి బుచ్చన్న, ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట లక్ష్మన్న యాదవ్, సతీష్ యాదవ్ లు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**నవాబ్‌పేట,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** మండలంలోని ఇప్పటూర్ గ్రామ పంచాయతీలోని చౌటపల్లి గ్రామానికి చెందిన మరికంటి రాంచంద్రయ్య (70) మరణించాడు. వారి మృతికి సంతాపం తెలిపిన ఇప్పటూర్ ఉప సర్పంచ్ దుబ్బ రవికిరణ్ పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో రవిందర్ గౌడ్,వార్డు మెంబర్ ఆంజనేయులు,దుబ్బరామస్వామి,కూచూరి లక్ష్మయ్య ,ఎర్రఆంజనేయులు,మరాఠిబాలయ్య,బుచ్చయ్య,నర్సింలు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 286 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2032 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1809 ధర పలికింది. అలాగే 18 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యానికి రూ.1584 ధర పలికింది. అతి తక్కువగా రూ.1439 ధర పలికింది. అలాగే 159 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు రూ.5920 ధర పలికింది. అతి తక్కువగా రూ.5719 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



పార్టీ జెండా ఎగురవేస్తున్న బిజెపి నాయకులు

**గండీడ్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** బిజెపి పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ప్రభునాయక్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాస్ బిజెపి శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. తదనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతీయ జనతా పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జనసంగ్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు శ్యాంప్రసాద్ ముఖర్జీ,దీన్ దయాళ్ ఉపాధ్యాయ, వాజ్‌పేయి నుండి నరేంద్రమోడీ వరకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త దేశంకోసం, ధర్మం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి దేశం ప్రథమ, పార్టీ ద్వితీయ తర్వాత వ్యక్తిగతంగా నమ్మి ఎలాంటి పదవులు, డబ్బుకు ఆశ పడకుండా పార్టీ సేవలో పునీతులవుతున్న తోటి నాయకులకు, కార్యకర్త మిత్రులకు బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశంకోసం దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా అవినీతి రహితంగా పాలన చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మైపాల్‌గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఆశన్న, మండల ఉపాధ్యక్షులు ఆలేటి నర్సింలు, ఈటె శ్రీనివాస్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు చాకలి బాలయ్య,సోషల్ మీడియా కన్వీనర్ కాకి నరేష్, వెన్నచేడ్ శక్తి కేంద్రం ఇంఛార్జి గొడుగు రాములు, గోపాల్, బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బిజెపి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**నవాబ్‌పేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జంగమయపల్లి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీశైలం, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మంచాల రాజు, బిజెపి గ్రామ ప్రధాన కార్యదర్శి సంగెం మహేష్, బిజెపి సీనియర్ నాయకులు కమ్మరి రామకృష్ణ, అల్లి శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ మల్లెపల్లి శివతారక్, బిజెవైఎం ఉపాధ్యక్షులు మంచాల నరేష్, రాజేందర్, కమ్మరి శివ, రాగుల రాజు, భార్గవ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

**పోమాల గ్రామంలో:** జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట మండలం పోమాల్ గ్రామంలో 43వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల జనరల్ సెక్రెటరీ కొందుటి రామకృష్ణ, బిజెవైఎం మండల అధ్యక్షులు బుడ్డోల్లుఆంజనేయులు, మండలఓబిసి ప్రధాన కార్యదర్శి చింత కింది మోహన్,శక్తి కేంద్రం సహాయక ఇంఛార్జి బోయిన నరేందర్, బిజెవైఎంప్రధాన కార్యదర్శి మందులరాము, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళకు అరుదైన శస్త్ర చికిత్స



**కొత్తకోట,ఏప్రిల్ 6 ప్రభాత వార్త:** పట్టణంలోని రాహుల్ మల్లీ స్పెషాలిటీ ఆసు పత్రిలో ఇల్లూరి హరిన్ రెడ్డి సుభద్రమ్మ నేతృత్వంలో గురువారం సాయంత్రం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఇల్లూరి హరిన్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎనబెట్ల గ్రామానికి చెందిన 38 సంవత్సరాల మహిళ కడుపులో నాలుగు కిలోల అండాశయంలో తిత్తిని తొలగించినట్లు ఆయన తెలిపారు.ఇలాంటి అరుదైన శస్త్రచికిత్స ఎప్పుడు చేయలేదని, మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. ఈ శస్త్ర చికిత్సలో పవిత్ర, పావని బృందం పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగిన ఇంగ్లీష్ పరీక్ష

**ఇటిక్యాల,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇటిక్యాల, కోదండపురం,కొండేరు 10వ బెటాలియన్‌లో గల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 4 పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో గురువారం జరిగిన ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. మొత్తం 648 మంది విద్యార్థులు ఉండగా అందరు విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ రాజు తెలిపారు. అదే విధంగా ఇటిక్యాల మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన వెంకట రంగయ్య అనారోగ్య కారణాల వల్ల తప్పుకోవడంతో వారి స్థానంలో డిపార్టుమెంటల్ అధికారిగా ఉన్న మనోహర్‌రెడ్డిని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా నియమించినట్లు అలాగే డిపార్టుమెంటల్ అధికారిగా వెంకటేశ్వర్‌రెడ్డి విధులు నిర్వహించినట్లు ఎంఈఓ రాజు తెలిపారు.

## వేములలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం




**ఇటిక్యాల,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేముల గ్రామంలో గురువారం బిజెపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వేముల గ్రామంలో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి రాజగోపాల్ హాజరు కాగా ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, భరతమాత చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ప్రతాప్‌నాయుడు, వెంకటేష్, జనార్ధన్‌రెడ్డి, మహేష్, శివబాబు,రమేష్, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు రక్త పరీక్షలు



**ఇటిక్యాల,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని యాక్తపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో 2,3 తరగతి చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం ఇటిక్యాల ప్రభుత్వ ఆసుపత్రి డా. స్రవంతి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. బోదకాల వ్యాధి రాకుండా ముందుగానే గుర్తించేందుకు గాను విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వ హించారు.రక్త పరీక్షల శాంపిల్స్‌ను జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి పంపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంతోష్, శేఖర్, ప్రభాకర్, నాగ శేషయ్య,ఎఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్త కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



చిన్నరాజమూర్, గోపన్‌పల్లిలో ఆంజనేయస్వామి మూలవిగ్రహం

**దేవరకద్ర,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం హనుమాన్‌జయంతి వేడుకలకు ఘనంగా నిర్వమించారు.ప్రతి ఏడాది దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఈ వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. దేవస్థానంలో స్వామి వారి సన్నిధిలో ఉదయం 8.30లకు పంచామృతాభిషేకం కార్యక్రమంలో వేడుకలకు శ్రీకారం చుట్టారు. అలాగే మహాలంకరణ, స్వామి వారి పల్లకిసేవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పవిత్రఘట్టాన్ని కన్నులపండువలా నిర్వహించారు.ఈ క్రతువును కనులారా తిలకించడానికి ఆయా గ్రామాలకు చెందిన భక్తులు చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవాలయానికి అధికసంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భగం భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలని నిర్వహించారు.దీంతో ఆంజనేయస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. దేవస్తానానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య పురోహితులు,వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు.



**దేవరకద్రలో శోభాయాత్ర:** దేవరకద్రలో గురువారం హనుమాన్‌జయంతి వేడుకల సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల అనంతరం అక్కడి నుండే ఈ శోభాయాత్ర ప్రారంభం అయింది.తీగలపృకట్ట, హరిజనవాడ, కుర్వగేరి,పాస్టఆఫీస్,కొత్తబస్టాండు,మార్కెట్‌యార్డుల మీదుగా ఈ శోభాయాత్ర తిరిగి శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి చేరుకొంది.ఈ కార్యక్రమంలో కాశాయ జెండాలను పట్టుకొన భక్తులు.పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే మండలంలోని గోపన్‌పల్లిలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో అర్చకుడు మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో హను మాన్‌జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే పెద్ద గోప్లా పూర్‌తో పాటు ఆయా గ్రామాలలో హనుమాన్‌జయంతి వేడుకలను నిర్వ హించారు.ఈ కార్యక్రమాంలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దేవరకద్రలో శోభాయాత్ర

# రాబోయే ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయం

- సికింద్రాబాద్ నుండి తిరుపతికి వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను మంజూరు చేసింది బీజేపీ ప్రభుత్వమే
- సోమశీల బ్రిడ్జి పనులను ప్రారంభించేందుకు ఈనెల 8న తెలంగాణకు హాజరుకానున్న ప్రధాని
- పెద్దమందడిలో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బంగారుశృతి

**పెద్దమందడి,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెల్టూరు రమేష్ అధ్యక్షతన బీజేపీ కార్యాలయాన్ని రాష్ట్ర బీజేపీ ప్రదాన కార్యదర్శి బంగారు శృతి ప్రారంభించారు. మండల కేంద్రంలో బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్వాల గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేయాలని ఆమె కోరారు. పెద్దమందడి మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయం ఏర్పాటు దాత దూల విఠల్‌రెడ్డి స్వాతి కి రాష్ట్ర పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి రూ.33వేల కోట్ల నిధులు మంజూరు చేసి సికింద్రబాద్ నుండి తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వే కల్వకుర్తి నుండి మాచర్ల (సోమశీల) తీగల బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ఈనెల 8వ తేదీన ప్రారంభోత్సవం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు మూడు ఎకరాలు,నిరుద్యోగ భృతి,దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం, దళిత బంధు, ఉచిత విద్య, వివిధ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని కాలయాపన చేస్తున్న కల్వకుంట్ల కుటుంబానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటు బ్యాంకు ద్వారా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు చేస్తే సహిస్తూ ఊరుకునే ప్రసక్తేలేదని అన్నారు. బీజేపీ పార్టీ ప్రజల్లోకి అభివృద్ధి పథకాలను తీసుకుపోవడం చూసి తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ను అక్రమ అరెస్టు చేయడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎ.రాజవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, రిటైర్ట్ పోలీస్ అధికారి సర్వేశ్వర్ రెడ్డి, ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, పార్లమెంట్ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సంస్థగత కార్యదర్శి కె.బుడ్డన్న, పెద్దమందడి మండల ఇంచార్జీ జింకల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బంగారు శృతిని సన్మానిస్తున్న మండల బీజేపీ నాయకులు

# వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చిత్రాని గీసిన అమరచింత చిత్రకారిణి ప్రవళిక

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంవైఎస్ ఫంక్షన్ హాల్ లో స్వర్గీయ కందూరు బుచ్చమ్మ, బుచ్చారెడ్డిల స్మారక సాహితీ పురస్కారం 2023 పురస్కార కవిత సంపుటాల విజేతలకు పురస్కార ప్రదానంలో భాగంగా అమరచింతకు చెందిన విద్యార్థి నామాల ప్రవళిక తండ్రి నామాల రవి అనే విద్యార్థి వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఛాయాచిత్రాన్ని గీసి అక్కడికి వెళ్లి వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి తన చిత్రాన్నీ అద్వితీయంగా గీశావని విద్యార్థిని అభినందించారు. ప్రవళిక గతంలో కూడా ఎంతోమంది ప్రముఖుల చిత్రాలను గీసి జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ అనేకమంది చేత ప్రశంసలుఅందుకున్నదని తెలిసి విద్యార్థి ప్రవళికప్రతిభను సృజనాత్మకతను మంత్రిఅభినందించారు.ఈ సందర్భంగా చిత్రకారిని ప్రవళికమంత్రికి,నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపింది.



మంత్రి నిరంజన్‌రెడ్డికి చిత్రపటాన్ని అందిస్తున్న చిత్రకారిని ప్రవళిక

# స్వచ్ఛ మున్సిపాలిటీ ప్రభుత్వ లక్ష్యం

- వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ విఎం అబ్రహాం

**అలంపూర్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.విఎం అబ్రహాం స్వచ్ఛ మున్సిపాలిటీ ప్రభుత్వ లక్ష్యం అని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం అన్నారు. గురువారం వడ్డేపల్లి మున్సిపాలిటీలోని పైపాడు పట్టణంలోని మున్సిపాలిటీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. పట్టణంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రణాళికా బద్దంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయని దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని కొనియాడారు. సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అలంపూర్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇండ్లకు స్వచ్ఛమైన తాగునీటిని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాదే అన్నారు. మున్సిపాలిటీలో మొత్తం 5 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆర్‌డిసి ఛైర్మన్ సీతారాంరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కరుణ, జడ్పీటిసి కాశపోగురాజు, వైస్‌ఛైర్మన్ సుజాత, కౌన్సిలర్‌మాణిక్యం, రవి, సుజాత, ఆంజనేయులు, డీలర్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సిసిరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

# ఎన్ఆర్ఈజీఎస్ పెండింగ్ బిల్లులపై సర్పంచుల ఆగ్రహం

**అడ్డాకుల,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశంలో నర్సరీలు, క్రీడ ప్రాంగణం, వాటర్ షెడ్ బిల్లులపై శాఖాపూర్ సర్పంచ్ జయన్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు. కందూరు సర్పంచ్ శ్రీకాంత్ సీసీ రోడ్ల ఎఫ్ టు కాఫీ సర్పంచులకు ఎందుకు ఇవ్వరని అలాగే ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాడి పత్రులు పంపిణీ చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా బలీదుపల్లి కన్మనూరు మిషన్ భగీరథ వాటర్ రావడంలేదని సర్పంచ్ సుమతమ్మ అధికారులకు ఆదేవించారు. పల్లె ప్రగతిలో ఇంతవరకు కందూరు గ్రామంలో రెండు వీధుల్లో వీధి దీపాలు ఇంతవరకు వేయలేదని ఏఈని ఆదేశించారు. తిమ్మాయపల్లి సర్పంచ్ 8స్తంభాలు ఇవ్వాలని అడిగారు. బలీదుపల్లి ఎంపీటీసీ గణేష్ లైన్‌మెన్‌ల ప్రవర్తన సరిగాలేదని కోరారు. విద్యాశాఖలో మన ఊరి మన బడి కార్యక్రమంలో కందూరు హై స్కూల్ శిథిలావస్థిలో ఉన్న ఎందుకు పట్టించుకోలేదని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. రేషన్ బియ్యం గురించి పక్కన ఉన్న పెద్దమందడి ఇతర మండలాలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నారుకానీ అడ్డాకుల మండలంలో దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం వచ్చే విధంగా చేయాలని సర్పంచులు,తహసిల్దార్ కు ఆదేశించారు. పంచాయితీరాజ్ శాఖ డీఈ శివరాబకృషంణ పై పల్లె ప్రగతిలో పెండింగ్ బిల్లులపై సర్పంచులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మంజుల, ఎంపీపీ నాగార్జున రెడ్డి, సూపరిండెంట్ శివ ప్రసాద్, జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి, తహసిల్దార్ కిషన్ నాయక్, అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

# కన్నుల పండుగలా కొనసాగిన హనుమాన్ శోభాయాత్ర

**కోయిల్‌కొండ,ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో హనుమాన్ జయంతి ఉత్సవాలను గ్రామస్తులు, యువజన సంఘాల నేతలు, యువకులు, గ్రామపెద్దలు, గ్రామ ప్రజా ప్రతినిధులు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా గ్రామంలోని తెలుగు వీధిలో గల ఆంజనేయస్వామి ఆలయము నుండి ప్రారంభమైన శోభాయాత్ర యువకుల కేరింతల మధ్య, నృత్యాలు చేస్తూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ తెలుగు వీధినుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర వైభవంగా గ్రామం గుండా కొనసాగుతూ స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతం వరకు కొనసాగుతూ అక్కడినుండి ఆది ఆంజనేయస్వామి ఆలయం వరకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు గావించి శోభాయాత్రను ముగింపజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. కృష్ణ, ఎంపిటిసి జగన్‌గౌడ్, మరో ఎంపిటిసి ఆంజనేయులుయాదవ్, గ్రామ పెద్దలు జి. రవిందర్, వై.విద్యాసాగర్‌గౌడ్, మనోజ్‌కుమార్, రిటైర్డ్ ఆర్మీ జవాన్ హనుమంతు, బండి నాగరాజు, ఎం. రామస్వామి, ఆనంద్, మోహన్, లక్కిగౌడ్, లక్ష్మినారాయణ, చరణ్, కృష్ణ పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర బైక్ ర్యాలీ

**వీపనగండ్ల,ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** మండల కేంద్రం నుండి ప్రారంభమైన పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్ర ఉమ్మడి మండలాలను కలుపుకొని దిగ్విజయంగా సంగినేనిపల్లి గ్రామంలో ముగించారు. వివరాల్లోకి వెళితే ఉదయం ప్రారంభమై పూలే అంబేద్కర్ సందేశ్ యాత్ర బైక్ ర్యాలీ నివీపనగండ్ల మండలం నుంచి మండలకేంద్రంలో ప్రారంభమై వీపనగండ్లమండల కేంద్రంలోని అన్ని గ్రామాలు, చిన్నంబావి మండలంలోని అన్ని గ్రామాల్లో బైక్ ర్యాలీ చేయడం జరిగింది. సంగినేనిపల్లిలో ముగింపుసభలో జిల్లా కెవిపిఎస్ ప్రదాన కార్యదర్శి డా.రాధకృష్ణ మాట్లాడుతూ ఈ దేశంలో అంటరానితనం కుల వ్యవస్థ ఉండకూడదని ఆర్థిక సమానత్వం ఉండాలని కులవివక్ష రూపుమాపడానికి మహనీయులు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే అంబేద్కర్ పోరాటాలు చేయడం జరిగిందని అన్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్థానంలో, ప్రాచీన మనువాదం తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నారని దీని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ప్రాచీన మనువాదాన్ని తీసుకురావడానికి కెవిపిఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. మనువాదాన్ని అణిచివేసి అంబేద్కర్ రాసిన అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని యధావిధిగా అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల ప్రదాన కార్యదర్శి డి.మురళీధర్, మండల అధ్యక్షుడు మీసాల శరత్, రాముడు, నాగేష్,రఘు, వెంకటేష్,విజయ్, పవన్,రాము, రామకృష్ణ, నవీన్, చంద్రయ్య, నరసింహ, రంజిత్ కుమార్, కృష్ణయ్య, రవి. చంద్రయ్య, రాముడు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## 125 అడుగుల అంబేద్కర్ విగ్రహా విష్కరణ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** ఏప్రిల్ 14న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గం నుంచి 300 మంది హజరయ్యే విధంగా చూడాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారని, ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గం నుంచి 6 బస్సుల్లో 300 మంది చొప్పున మధ్యాహ్నం 1.30 గంటల వరకు సభస్థలికి చేరుకునే విధంగా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై సమీక్షించారు. కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ 24 బస్సుల్లో 4 నియోజకవర్గాల నుంచి 300 మంది చొప్పున ప్రజలను తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తైందని, మండల స్థాయి లబ్దిదారుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీఓలు హన్మనాయక్, నాగలక్ష్మి, రాంచందర్‌నాయక్, పీడీడీ ఆర్డీఓ నర్సింగ్‌రావు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి, రవాణా శాఖ అధికారి ఎర్రిస్వామి తదితరులు ఉన్నారు.

## దైవభక్తితో సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లువిరుస్తాయి

**కల్వకుర్తి, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** దైవభక్తితో సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లువిరుస్తాయని ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని కొట్ర తాండలో హనుమాన్ జయంతి వేడుకలకు ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజహితం కోసం ఆధ్యాత్మికత, శాంతి సామరస్యాలు కొనసాగాలంటే దైవభక్తి చాలా అవసరమని, ప్రజలందరు భక్తి భావం కలిగి ఉండి హనుమాన్ కృపతో ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం తాండ వాసులు ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సోమ్లు, రంజిత్, వెంకటేష్, విస్లావత్ అశోక్, డాక్యా, భక్తులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## హనుమాన్ దేవాలయానికి భూమి పూజ

**వెల్దండ, ఏప్రిల్ 06 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పల్గుక్రింది తాండలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ దేవాలయానికి సర్పంచ్ అంజయ్యతో కలిసి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి భూమి పూజ చేసి ఆలయాభివృద్ధికి రూ.1లక్ష విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన నాణ్యతగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. తాండలో నిరుపేద మహిళ సంగీతకు స్వయం ఉపాధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాండ వాసులు పాండునాయక్, ఉమాపతి, కిషన్‌నాయక్,ఆదిరాం, పంతుల, లక్ష్య, రాములు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.